

ఎస్‌పి సుధీర్‌కుమార్‌రెడ్డికి ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా ఎస్‌పిగా పనిచేసి బదిలీపై వేరే రాష్ట్రానికి వెళ్తున్న సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డికి జిల్లా అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ ఎస్‌ఆర్.రాజశేఖర్ రాజు పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా 200 మంది పోలీసులు అధికారులు, మరియు సిబ్బంది ఎస్‌పి బంగ్లా నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి పూల వర్షం కురిపించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

వైసిపి పాలన అస్తవ్యస్తం

- ధరలు, ఛార్జీలతో ప్రజలపై భారం
- కోరుకొండ బహిరంగ సభలో చంద్రబాబు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, సీతానగరం

వైసిపి పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఓవైపు నిత్యావసర సరుకుల ధరలు, కరెంటు ఛార్జీలు మరో వైపు అవినీతి, అక్రమాలు పెచ్చరిల్లుతున్నాయని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. కోరుకొండలో మంగళవారం రోడ్‌షో, బహిరంగ సభ నిర్వహించారు. తొలుత రాజమహేంద్రవరంలో నీటి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అనంతరం సీతానగరం మండలం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. పురుషోత్తపట్నం పథకాన్ని వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. రాజానగరం మీదుగా రోడ్డుషో నిర్వహించారు. అనంతరం చాగల్నాడు ప్రాజెక్టును పరిశీలించారు. శ్రీరంగపట్నం మీదుగా కోరుకొండ వరకూ రోడ్‌షో నిర్వహించారు. అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. ప్రజలు తన పర్యటనకు బ్రహ్మరథం పట్టారన్నారు. ప్రజల్లో చైతన్యం చూశాక మనస్ఫూర్తిగా వెళ్తున్నానని అన్నారు. రాబోయే రోజుల్లో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావటం ఖాయమన్నారు. ఈ సందర్భంగా పలు హామీలను గుప్పించారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని మరోమారు స్పష్టం చేశారు. సోలార్ వ్యవస్థను తానే పరిచయం చేశానని గుర్తు చేశారు. తక్కువ ధరకు విద్యుత్ ఉత్పత్తి చేసి ఛార్జీలు తగ్గించేందుకు కృషి చేస్తానని అన్నారు. రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని తాను అధికారంలోకి రాగానే బ్రహ్మాండమైన రోడ్లు వేస్తానని తెలిపారు. రైతులకు ఏడాదికి రూ.20వేలు ఇస్తానన్నారు. మహిళలకోసం ప్రకటించిన మహాశక్తి పథకాలను వివరించారు. భావి తరాల భవిష్యత్తు, సమాజ స్థితిగతులను ఆలోచించి రాబోయే ఎన్నికల్లో టిడిపికి పట్టంగట్టాలన్నారు. వైసిపి పాలనలో విద్యుత్ ఛార్జీలను 8 సార్లు పెంచారని గుర్తు చేశారు. నిత్యావసర సరుకులు, ఇంటిపన్నుల భారాన్ని వేశారన్నారు. మద్యం ధరలు పెంచి జేబులు నింపుకుంటున్నారని, ఆ సొమ్మంతా తాడేపల్లి కొంపకు పోతోందన్నారు. గోదావరి చెంతనే ఉన్నా సామాన్యులకు ఇసుక దొరకట్లేదన్నారు. పోలీసులు అక్రమాలను ఎందుకు పట్టించుకోవట్లేదని ప్రశ్నించారు. రాష్ట్రం మొత్తంలో జె ట్యాక్స్ నడుస్తుంటే రాజానగరం నియోజకవర్గంలో జక్కంపూడి ట్యాక్స్ నడుస్తోందని విమర్శించారు. భూములు కొని ప్రభుత్వానికి తిరిగి విక్రయించడం ద్వారా రూ.500 కోట్లు స్కాముకు పాల్పడ్డారన్నారు. ఎంఎల్‌ఎ సోదరుడు కొండలను కరిగించేశారన్నారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తన హయాంలో ఇటువంటివి ఉన్నాయా..? అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే అక్రమార్కుల సంగతి తేల్చే బాధ్యత తీసుకుంటామన్నారు. ఎవరు తప్పులు చేసినా విడిచిపెట్టేది లేదన్నారు. భూ సమస్యలను పరిష్కరించి శాశ్వత హక్కు కల్పిస్తానని చెప్పారు. అన్నారు.



పురుషోత్తపట్నం ఎత్తిపోతల ప్రాజెక్ట్ విధ్వంసం పై సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్న చంద్రబాబు

పోలవరం నిర్వాసితులను మోసం చేసిన వైసిపి

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మంగళవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రాజెక్టుల స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులను మోసం చేసిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి ని, నాలుగేళ్లలో ఏ ఒక్కరికీ పరిహారం అందజేయలేదని, జాబితా మార్పు అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పట్టిసీమతో సమానంగా ఎకరానికి రూ.19 లక్షల పరిహారం ఇస్తాన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితులకు కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో టిడిపి ప్రభుత్వం పునరావాసం కల్పించిందని, శరవేగంగా ఇళ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పరిధిలో కొత్తగా ఒక్క కట్టడమూ జగన్మోహన్ రెడ్డి చేపట్టలేదని, ఇంకా 214 కట్టడాలు కట్టాల్సి ఉండగా, 50 శాతం కనెక్టివిటీ పనులు పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు.

‘స్వనిధి’లోన్‌పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా లీడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ‘స్వనిధిలోన్’పై అవగాహన సదస్సు, లక్ష్యాలను సాధించిన వారి అభినందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ డా.కె.మాధవీలత మాట్లాడుతూ వీధి విక్రయదారులు ప్రధానమంత్రి స్వనిధి రుణాలను సక్రమంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. లబ్ధిదారులకు బ్యాంకులు అందిస్తున్న రుణాలను వ్యాపారాభివృద్ధి కోసము ఉపయోగించుకోవాలని అన్నారు. కమిషనరు కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరితగతిన రుణాలను చెల్లిస్తే తిరిగి అధిక మొత్తములో రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. బ్యాంకులు వద్ద పెండింగులో ఉన్న అన్ని రుణాలను వీలైనంత తొందరగా విడుదల చేయాలని అన్నారు.

అమలుకాని సిఎం హామీలు

- విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

గత ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా ఉండి, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకాలేదనీ నాలుగు సంవత్సరాలుగా విఆర్ఎ సమస్యలను పరిష్కరించాలని అనేక సార్లు అధికారులకు ప్రభుత్వ పెద్దలకు విన్నవించినా ఫలితం శూన్యం అని సిఐటియుజిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎం.సుందరబాబు, బి.రాజు లోవలి అన్నారు. విఆర్‌ఎల సమస్యల పరిష్కారానికై దశల వారీ ఆందోళనలలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రెండవ రోజు ధర్నా చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఎస్‌కె.రెహ్మాన్, జిల్లా అధ్యక్షులు ఎం.వెంకట రమణ విఆర్‌ఎలకు పే స్కేలు అమలుచేయాలని, నామీనులుగా పనిచేస్తున్న వారందరిని విఆర్‌ఎలుగా నియమించాలని, అర్హులకు విఆర్ఎ, అటెండర్, వాచ్మెన్ ప్రమోషన్స్ ఇవ్వాలని, డిఎ రికవరీ నిలిపి రిటైర్డ్ బెనిఫిట్స్ తో కూడిన వేతనం అమలు చేయాలని దశల వారీ ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక విఆర్‌ఎలకు ఒక్క రూపాయి పెంచకపోగా వున్నటువంటి డిఎ కూడా కోత విధించిందన్నారు. డిఎ రికవరీ ఆపాలని ఎన్ని సార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ఏ మాత్రం కనికరించలేదన్నారు. గత్యంతరం కాని పరిస్థితుల్లో మరోదశ పోరాటం నిర్వహించామన్నారు. రెండు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దీక్షలకు ప్రభుత్వం స్పందించకుంటే ఆగష్టు 23, 24 తేదీలలో విజయవాడలో రాష్ట్ర స్థాయి దీక్షలు చేపడుతామని, ఆగష్టు 25న జగనన్నకు నేరుగా చెబుదాం! ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు. విఆర్‌ఎల దీక్షలకు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ మాణిక్యంబ, బేబీ రాణి తదితరులు మద్దతు ప్రకటించారు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు విఆర్‌ఎల న్యాయమైన డిమాండ్స్ కు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో వి. ఆర్‌ఎల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సుబ్బారావు, కోశాధికారి దొరబాబు, రాజమహేంద్రవరం డివిజన్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, కొవ్వూరు డివిజన్ అధ్యక్షులు రాజు, మరియు జిల్లా నలుమూల నుంచి విఆర్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలోపాల్గొన్న విఆర్‌ఎలు,సిఐటియు తదితర ప్రజాసంఘాలనేతలు

ఓటరు గుర్తింపు ప్రక్రియలో హేతుబద్ధత ఉండాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు జరుపుతున్న ఇంటింటి సర్వే లో బూత్ స్థాయి అధికారులు ఓటరు గుర్తింపు ప్రక్రియలో హేతుబద్ధత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నియోజక వర్గాల వారిగా ఓటరు గుర్తింపు సర్వే పై జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ తో కలిసి నియోజక వర్గ ఇ ఆర్ ఒ, సహాయ ఇఆర్‌ఒలతో సర్వే పురోగతిపై సమీక్ష చేశారు. ఈ సమీక్ష లో భాగంగా కలెక్టర్ డా కె.మాధవీలత మాట్లాడుతూ, వచ్చే ఏడాది రాష్ట్రంలో సాధారణ ఎన్నికల నిర్వహించే క్రమంలో ఓటరు జాబితా లో ఓటరు గుర్తింపు, ఓటు హక్కు లేని వారికి ఓటు హక్కు కల్పించడం, ఇల్లు, నియోజక వర్గం మారిన ఓటరు గుర్తింపు, మరణించిన వారి వివరాలు వంటి ప్రతి ఒక్క ప్రక్రియ ను అత్యంత జాగ్రత్తగా సర్వే చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే క్షేత్ర స్థాయి లో బూత్ స్థాయి లో ఇంటింటి సర్వే ప్రక్రియ జరుగుతున్న దష్ట్యా నియోజక వర్గ స్థాయి ఓటరు నమోదు చేసే ఇఆర్‌ఒలు మరింత ప్రత్యేక దష్టి పెట్టాలని ఆదేశించారు. మార్పులు, చేర్పులు, యువ ఓటరు నమోదు పై వ్యక్తిగత పర్యవేక్షణ బాధ్యతలను చేపట్టి రాబోయే 14 రోజులు అత్యంత కీలకం అని కలెక్టర్ మాధవీలత పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, నియోజక వర్గ ఈ ఆర్ ఓ, సహాయ ఈ ఆర్ వో, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.




తాడి శ్రీనివాసరావు

హౌస్ వైరింగ్, గృహోపకరణాల మరమ్మతులపై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం లోని స్థానిక ఆల్కట్ గార్డెన్స్ నందు ఉన్న యూనియన్ బ్యాంక్ కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో హౌస్ వైరింగ్ మరియు గృహోపకరణాల రిపేరింగ్‌లోఉచిత శిక్షణ ఇస్తామని డైరెక్టర్ తాడి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఈ శిక్షణ కేవలం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులకు మాత్రమే శిక్షణ కాలంలో ఉచిత వసతి భోజన సదుపాయం కల్పిస్తారన్నారు. అర్హత పదవ తరగతి పాస్, ఫెయిల్ అయిన వారు ఆ పైన వయసు 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల్లో వారు అర్హులు శిక్షణ కాలం 30 రోజులు క్లాసులు 9:30 గంటల నుంచి 5:30 గంటల వరకు క్లాసులు జరుగుతాయన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ బ్యాంక్ రుణానికి చేయూతనందిస్తామని ఆయన తెలిపారు. వివరాలకు దిగువ నంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ : 0883-2428807, 7780599939లో సంప్రదించ వచ్చున్నారు.

కార్టూ‘నిజం’



పలుచోట్ల మిషన్ ఇంద్రధనస్సు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.

చాగల్లు : చాగల్లు గ్రామం అశోక్ నగర అంగన్‌వాడీ కేంద్రం లో మంగళవారం మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం లో భాగంగా చిన్న పిల్ల లకు పోలియో చుక్కలు వేశారు. చాగల్లు మండల వైసిపి మండల అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సకాలం లో వ్యాధి నిరోధక డ్రాప్స్, టీ కాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఇ.తనూజ, గ్రామపంచాయితీ సభ్యులు, చింతపల్లి వెంకట రమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమ ప్రారంభోత్సవం మంగళవారం మండలంలోని పిహెచ్‌సిల వద్ద నిర్వహించారు. పాలంగిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన పిహెచ్‌సి వైద్యాధికారి ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ సోమవారం నుంచి శనివారం వరకు ఉండ్రాజవరం పిహెచ్‌సి పరిధిలో ఉన్న గ్రామాల్లో నిర్దేశించిన తేదీల్లో డ్రాప్ అవుట్స్‌గా మిగిలిన 0-5 వయస్సు గల పిల్లలకు, గర్భిణులకు టీకాలు వేస్తారన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ఎం.సుబ్రహ్మణ్యం, ఆరోగ్య పర్యవేక్షకులు జున్నూరి శ్రీనివాస్, నాగమణి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉండ్రాజవరంలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది



చాగల్లులో చుక్కల మందు వేస్తున్న దృశ్యం

వ్యాయామంతో మానసిక ఒత్తిడి దూరం

జిల్లా ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి -కడియం

పోలీసు సిబ్బంది దైనందిక జీవితంలో మరియు విధి నిర్వహణలో అనేకమైన మానసిక ఒత్తిడిలకు గురవుతారని, ఆ ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు వ్యాయామం తప్పనిసరిగా ఉండాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి అన్నారు. కడియం పోలీస్ స్టేషన్ వద్ద ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఇండోర్ షటిల్ కోర్టును, అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫిష్ అక్వేరియంను మంగళవారం గాయత్రీ బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు వేదాంతం నాని మంత్రోచ్చారణల మధ్య ఎస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ వ్యాయామం చేయటం వల్ల ఒత్తుడుల నుండి బయట పడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేసి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. ప్రశాంతతకు నిలయమైన పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ వద్ద ఒక మొక్కను నాటారు. అనంతరం స్థానిక పాత్రికేయులతో ఎస్‌పి మాట్లాడుతూ జిల్లా నుండి ప్రమోషన్ పై కర్ణాటక వెళుతున్నానని, జిల్లాలోని ప్రజలు, వివిధ శాఖల అధికారులు తనపై చూపిన ఆదరాభిమానాలు మరువలేనివన్నారు. జిల్లాలో ప్రశాంతమైన వాతావరణం ఉందని, శాంతిభద్రతలకు ఎటువంటి ఇబ్బందులు లేదన్నారు. కార్యక్రమంలో ఎపిపిఎస్ అడిషనల్ ఎస్‌పి ఎం.రజిని, అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) ఎస్‌ఆర్.రాజశేఖర్ రాజు, అడిషనల్ ఎస్‌పి (క్రైమ్) జి.వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి డి.రామవర్మ, సౌత్ జోన్ డిఎస్‌పి కె.శ్రీనివాసులు, కడియం, ధవళేశ్వరం సిఐలు పివిజి తిలక్, కె.మంగాదేవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



షటిల్ కోర్ట్ ను ప్రారంభిస్తున్న ఎస్‌పి

ఎన్‌జిఒ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఈనెల 21 22 తేదీలలో విజయవాడలో జరిగే ఆంధ్రప్రదేశ్ ఎన్‌జిఒ సమాఖ్య రాష్ట్ర మహాసభలకు అన్ని శాఖలకు చెందిన ఉద్యోగులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని గోపాలపురం తాలూకా ఉద్యోగ సంఘాల సమాఖ్య జెఎసి నాయకుడు జోడాల వెంకటేశ్వరరావు కోరారు. ఈ మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను తాళ్లపూడి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగుల సమక్షంలో మంగళవారం ఆవిష్కరించారు. సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ మహాసభలకు సిఎం జగన్ హాజరు కానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలో చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్ : ధవళేశ్వరం ఎన్‌జిఒ సంఘ అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు, కార్యదర్శి ఎస్.జై కుమార్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్జీవో 21 వ మహాసభలకు ఆహ్వానిస్తూ ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఇ జి.శ్రీనివాసరావుచే పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.రాజుబాబు, సహ అధ్యక్షులు బి.లక్ష్మణుడు, కోశాధికారి కెఎన్.గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు పిఎస్.శేషు కుమార్, సయ్యద్ బాజీ, సహకార్యదర్శులు ఎమ్.సతీష్‌కుమార్, కెఎస్.శ్రీనివాసరాజు, సంఘ నాయకులు పాల్గొన్నారు.



తాళ్లపూడిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం



ధవళేశ్వరంలో పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-పెరవలి

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని నిడదవోలు ఎంఎల్‌ఎ జి.శ్రీనివాసనాయుడు అన్నారు. మండలం ముక్కామల గ్రామంలో గడప..గడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. పెన్షన్, రైతు భరోసా, విద్యా దీవెన, ఇంటి స్థలాలు, ఆసరా, గ్రామంలో రోడ్లు పలు అభివద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అర్హులై అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు నేరుగా అందే విధంగా ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతా త్రిమూర్తులు, ఎంపిపి కె.సీతారాం ప్రసాద్, మండల అధ్యక్షులు వీరమల్లు సత్యనారాయణ, వైస్ ఎంపిపి వేంద్ర శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు రేలంగి ఏసు, ఎంపిటిసి సభ్యులు గండేపల్లి రామకృష్ణ, ఎంపిడిఒ దామోదర్రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీనివాసనాయుడు

పంట కోత ప్రయోగాల పై సమావేశం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా స్థాయి పంట కోత ప్రయోగాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, వ్యవసాయ మరియు అనుబంధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. జెసి మాట్లాడుతూ వైయస్ఆర్ ఉచిత పంట బీమ పథకం అమలు చేయడానికి రైతులకు బీమా పరిహారం చెల్లించడానికి వరి పంట కోత ప్రయోగాలు దిగుబడి కీలకం అన్నారు. ఆమేరకు జిల్లాలో నిర్వహించనున్న పంట కోత ప్రయోగాలులో తూకము వేసేటప్పుడు ప్రతి గ్రాము కూడా చాలా విలువైనదని అన్నారు. పంట కోత ప్రయోగాల ఆధారంగా ధాన్యం కొనుగోలు కు సంబంధించి ముందస్తు అంచనాలు వేయడానికి వీలు పడుతుందన్నారు. పంట కోత ప్రయోగాలు గ్రామ స్థాయి వ్యవసాయ సహాయకులు అందరూ కూడా అతి జాగ్రత్త తో చేయాలని కోరారు.



ఉపాధ్యాయులతో ఫ్యాప్టో ఛైర్మన్

12న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఉపాధ్యాయులపై యాప్స్ భారం తొలగించడంతోపాటు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాకు కార్యక్రమాలకు ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలని తూర్పుగోదావరి జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ పి.జయకర్ కోరారు. మంగళవారం మండలానికి వచ్చిన జయకర్ తాళ్లపూడి లోని పరస పద్మ రాజారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై చర్చించారు. అనంతరం మండలంలోని పలు పాఠశాల సందర్శించి ధర్నా యొక్క ఆవశ్యకతను ఉపాధ్యాయులకు వివరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శులు డి.మనోజ్ కుమార్, ఎం.రవి, సీనియర్ నాయకులు బి.విజయబాబు, సిహెచ్‌విఎస్.శ్రీనివాస్

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వైఎస్ఆర్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు, వైఎస్ఆర్ అచీవ్ మెంట్ అవార్డులు 2023 లోగో కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.మాధవీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోగో మరియు మస్కట్ పోటీకి ఎలా దరఖాస్తు చేయాలో సూచనాత్మక వీడియో ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికారిక సంస్థ విడుదల చేసిందని, దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 10 అని తెలియ చేశారు. పోటీలో ఎంపికైన విజేతలకు మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండో బహుమతిగా రూ.30 వేలు, మూడవ బహుమతిగా రూ.20 వేలు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ఈ లోగో మస్కట్ ఎంపిక పోటీల్లో పాల్గొని వారు లోగో, మస్కట్ తో పాటు అందుకు అనుగుణంగా 50 పదాలు మించకుండా సజనత్మక సందేశం, అధికారిక లోగో ఆవిష్కరణ చేయనున్న దష్ట్యా ఆడుదాం ఆంధ్రా masket logo competition వెబ్ సైట్ లో సెర్చ్ చేసి కోరిన వివరాలు అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. మీ పేరు, మొబైల్ నంబర్, ఆధార్ వివరాలు, ఈ మేయిల్ ఐడి, కాలేజ్, సంస్థ వివరాలు, లోగో మస్కట్ అప్లోడ్ చేసి సదరు లోగో కి చెందిన వివరణ 50 పదాలు మించకుండా వివరాలు అప్లోడ్ చేయలన్నారు. మార్గదర్శకాలను అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో ‘మహాశక్తి’

ప్రజాశక్తి-పెరవలి

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో భవిష్యత్తు కు గ్యారెంటీ లో భాగంగా మహిళల కోసం ఆ పార్టీ హామీ ఇచ్చిన మహాశక్తి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మంగళవారం మండలం మల్లేశ్వరం గ్రామంలో ర్వహించారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మహిళలకు టిడిపి భవిష్యత్ గ్యారెంటీలో భాగంగా ప్రవేశపెట్టే పథకాలను ఆమె వివరించారు పెంచిన గ్యాస్ విద్యుత్తు నిత్యాసర వస్తువులు పెరుగుదల ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఆకుల వెంకటేశ్వరరావు మండల అధ్యక్షులు అతికాల రామకష్ణమ్మ(శ్రీను), రాజమహేంద్రవరం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొడ్డు రామాంజనేయులు, ఐటిడిపి అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.



మల్లేశ్వరంలో కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

లోక్ అదాలత్‌పై ముందస్తు సమావేశం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా న్యాయస్థాన ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల వారితో మంగళవారం ముందస్తు లోక్ అదాలత్ సమావేశం నిర్వహించారు. సెప్టెంబరు 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసుల పరిష్కారానికి సంబంధించి పిటీషనర్లు, ఇన్సూరెన్స్ సంస్థల అధికారులు మరియు రెండు పక్షాల న్యాయవాదుల మధ్య సమన్వయం కుదిర్చే విధంగా చర్చలు జరిగాయి. రానున్న జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కారమయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు

నేరాలు ఘోరాలు

యువకుడు మృతి

ప్రజాశక్తి-కడియం

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కడియం గ్రామంలోని పడాలవారి వీధికి చెందిన యువకుడు బూసి దుర్గామల్లేశ్వరరావు మృతి చెందాడు. మల్లేశ్వరరావు సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. అపస్మారకస్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు కడియం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం మరణించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు కడియం పోలీసులు తెలిపారు .

అప్పు చెల్లించట్లేదని దాడి

కరెంట్ స్తంభానికి కట్టేసి కొట్టిన వైనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

తీసుకున్న అప్పు చెల్లించట్లేదనే నెప్పంతో వ్యక్తిని విద్యుత్ స్తంభానికి కట్టి తీవ్రంగా కొట్టారు. ప్రస్తుతం బాధితుడు చావుబతుకుల మధ్య రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన ధవళేశ్వరంలోని స్థానిక మార్కెట్ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్రి సాయిరావు, కర్రి మంగ, కర్రి ప్రమీల వద్ద గాడ అబ్బులు రూ.5లక్షల వరకూ అప్పు తీసుకున్నాడు. తిరిగి చెల్లించకపోవడంతో అతన్ని కులం పేరుతో దూషిస్తూ అవమానపరిచారు. మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో సాయిరావు, మంగ, ప్రమీలలు కలిసి అబ్బులుని పట్టుకుని విద్యుత్ స్తంభానికి కట్టేశారు. అత్యంత పాసవికంగా కొట్టారు. తీవ్రంగా గాయపడిన అబ్బులు ప్రస్తుతం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి న మేకల చిట్టిబాబు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎస్.యానానికి చెందిన మేకల చిట్టిబాబు(47)అదే గ్రామంలో ఉన్న రవ్వ ఆన్షోర్ ఆయిల్ కంపెనీలో ఎలక్ట్రీషియన్గా విధులు నిర్వహిస్తున్నాడు. అమలాపురంలో కాపురం ఉంటున్నాడు. ఈ నెల 4న ఎస్.యానాంలో విధులు ముగించుకుని తిరిగి అమలాపురం ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. చల్లపల్లి జమీందారి తూము వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో చిట్టిబాబు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన చిట్టిబాబును చికిత్స నిమిత్తం అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు తెలిపారు.

యువకుడ్ని కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని జొన్నాడ గౌతమి పాత బ్రిడ్జి పైనుంచి గోదావరిలోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న ఒక యువకుడ్ని హైవే పెట్రోలింగ్, పోలీసులు కాపాడారు. మంగళవారం ప్రమాదాలు నివారణలో భాగంగా హైవే పెట్రోలింగ్ హైవే పోలీస్ పెట్రోలింగ్ పైలెట్ వాహనాలు గస్తీ తిరుగుతున్నాయి. ఈ సమయంలో గౌతమి పాత బ్రిడ్జిపై నుండి గోదావరిలోకి దూకేందుకు ప్రయత్నిస్తున్న ఉండ్రాజవరం మండలం పెరికిలు గ్రామానికి చెందిన బచ్చా సతీష్ను పోలీసులు ఆపారు. సతీష్ తణుకులో ఓ ప్రైవేట్ బంకులో పనిచేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. మందుల కోసం రావులపాలెం వచ్చాడు. అక్కడ నుండి జొన్నాడ వైపుకు వచ్చి పాత బ్రిడ్జి గోడ ఎక్కి గోదావరిలోకి దూకేందుకు ప్రయత్నం చేస్తుండగా హైవే పోలీసులు గుర్తించి కాపాడారు. సిబ్బందిని ఎస్ఐ ఎస్.శివప్రసాద్ అభినందించారు.

37.37 కింటాళ్ల బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

కొవ్వూరు మండలం వేములూరులో అక్రమంగా నిల్వ ఉంచిన 37.37 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.కుమార్ తెలిపిన వివరాల మేరకు మంగళవారం తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలములోని వేములూరు గ్రామంలో 3-78/బి నెంబరు గల ఇంట్లో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచారని సమాచారం అందిందన్నారు.దీంతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులతో కలసి ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. 82 బస్తాల్లో 37.37 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. కొల్లేపర శ్రీనివాసమూర్తి కొవ్వూరు మండలంలోని వేములూరు, ఔరంగాబాద్, కొవ్వూరు టౌన్ గ్రామల కార్డుదారుల నుంచి ఈ బియ్యాన్ని సేకరించాడన్నారు. అదే బియ్యాన్ని అధిక ధరకు కొవ్వూరు మండలంలో కోళ్లఫామ్లకు విక్రయిస్తున్నాడని తెలిపారు. ఈ బియ్యానికి సంబంధించి ఎటువంటి బిల్లులు లేవన్నారు. వీటి విలువ సుమారు రూ.1.54లక్షలు ఉంటుంద న్నారు. వీటిని స్వాధీనం చేసుకుని నిందితునిపై 6-ఎ కేసు నమోదు చేశామన్నారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసినా, నిల్వ చేసినా చర్యలు తప్పవన్నారు. కొల్లేపర శ్రీనివాసమూర్తి కొవ్వూరు మండలంలోని ఔరంగాబాద్ గ్రామంలోని చౌక దుకాణం డీలర్గా ఉన్నాడన్నారు. ఈ రేషన్ షాపును కూడా తనిఖీలు చేశామన్నారు. గ్రౌండ్ స్టాక్కు, ఈ-పాస్ మెషిన్కు వ్యత్యాసం వున్నందున కొవ్వూరు సివిల్ సప్లయ్స్ అధికారులు చౌక దుకాణంపై 6-ఎ కింద కేసు నమోదు చేశారన్నారు. ఈ తనికీల్లో ఇన్స్పెక్టర్ రమేష్, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, హెడ్ కానిస్టేబుల్ జీవానందంపాల్గొన్నారు.

పూర్తయిన ఇళ్లకు వసతులు కల్పించాలి

అధికారులకు కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో జగనన్న లే అవుట్లలో పూర్తయిన ఇళ్లకు మంచినీటి కుళాయిలు, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంతో పాటు మరుగుదొడ్ల నిర్మాణం చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి గృహ నిర్మాణాలు, హార్టీకల్చర్ ప్లాంటేషన్, గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే, నాడు-నేడు పనులు, సిసిఆర్సి కార్డుల పంపిణీ, బ్యాంకు రుణాల మంజూరు, జగనన్న పాల వెల్లువ, పశువుల కొనుగోలు, ప్రభుత్వ శాశ్వత భవనాలు వంటి అంశాలకు సంబంధించిన పురోగతిని క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా వేగవంతం చేయాలన్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి కౌలు రైతులందరికీ కార్డుల పంపిణీ చేపట్టాలన్నారు. అర్హత ఉన్న కౌలు రైతులను గుర్తించి పంట రుణాలు మంజూరు ప్రక్రియ చేపట్టాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. బ్యాంకు అధికారులతో మాట్లాడి కౌలు రైతులకు రుణాల మంజూరు చేపట్టాలన్నారు. జగనన్న పాలవెల్లువలో ఎక్కువమంది రైతులు పాలు పోసేవిధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కేంద్రంలో రోజుకు కనీసం 150 లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా తీసుకోవాలన్నారు. పాడి రైతులకు పశువులు కొనుగోలు చేసేందుకు రుణం మంజూరుకు దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్న పాలవెల్లువ పథకానికి సంబంధించి బిఎంసియు యూనిట్ల గ్రౌండింగ్ చేపట్టాలని సూచించారు. వాలంటీర్ ఎడ్యుకేషన్ సర్వే, గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను సక్రమంగా నిర్వహించాలన్నారు. వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టరు తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యకలా పాలతో పాటు బిఎల్ఓల ద్వారా 2023, జులై 21న ప్రారంభమైన ఇంటింటి సర్వే ప్రక్రియ అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో సజావుగా చేపట్టాలన్నారు. ప్రతి ఇంటినీ సందర్శించి ఆ ఇంట్లో ఉన్న ఓటర్లను తనిఖీ చేయాల న్నారు. ఫారం-6 ద్వారా 2024, జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన వారు ఓటరుగా నమో దుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్-ఎస్ఆర్)-2024 కింద దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని కోరారు. నిర్మాణం పూర్తయిన గ్రామ సచివాలయం, ఆర్బికె, వెల్ నెస్ సెంటర్ భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జెసి ఎస్.ఇలాక్కియా, గృహ నిర్మాణ శాఖ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డిఇఒ నాగమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డిఆర్డిఎ ఎపీడీ కె.శ్రీరమణి, ఎస్ఇ పిఅర్, డిఎల్డిఒలు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడుతున్న కలెక్టర్

యానాం వార్తలు

నేడు యువజన సదస్సు

ప్రజాశక్తి - యానాం

యానాం లయన్స్ క్లబ్ పిల్లారాయ, అలాగే లయన్స్ క్లబ్ యానాం, కాపులపాలెం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం యువజన అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. బ్రహ్మ కుమారి సమాజం ద్వారా ఈ సదస్సు జరుగుతుందని లయన్స్ క్లబ్ పిల్లారాయ అధ్యక్షుడు పులవర్తి శ్రీను తెలిపారు. అనంతరం కాపులపాలెం రవి జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు యువతకు పిలుపు నిచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

విద్యుత్ లైన్ల నిర్వహణ కారణంగా బుధవారం యానాంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ లంక కృష్ణారావు తెలిపారు. సాయిరాంనగర్, సంతోష్ నగర్, బ్రహ్మానందనగర్, గోపాల్ నగర్, శ్రీరాంనగర్, యుకెవి నగర్, భీమ్ నగర్, కనకాల పేట, అగ్రహారం, బెజవాడ గార్డెన్స్, కొత్తపేట టీచర్స్ కాలనీ, సాలికోట తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు దీనిని గుర్తించి సహకరించాలని ఎఇ కృష్ణారావు ఈ సందర్భంగా కోరారు. మిగిలిన ప్రాంతాల్లో యధావిదిగా విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ట్రీకటింగ్, విద్యుత్ లైన్లకు మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మందుగుండు దుకాణంలో పేలుడు

ప్రజాశక్తి-బిక్కవోలు

తొస్సిపూడి గ్రామంలో అనధికారకంగా నిల్వ ఉంచిన మందు గుండు దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. కోటి రూపాయలు ఆస్తి నష్టం సంభవించింది పోలీసులు, స్థానికులు, రెవిన్యూ సిబ్బంది, తెలిపిన వివరాల ప్రకారం తొస్సిపూడి గ్రామంలో ఉదయం 8.50 గంటలలకు రామకృష్ణా రెడ్డి ఎంటర్ ప్రైజస్, ఐఒసి పెట్రోల్ బంక్ పక్కన ఉన్న కొవ్వూరి వెంకటరెడ్డికి చెందిన రేకుల షెడ్డులో అనధికారకంగా నిల్వ ఉంచిన మందు గుండు సామాగ్రి దుకాణంలో పేలుడు జరిగింది. పందలపాక పంచాయతి పరిధిలో కె. గోవిందు చెందిన శ్రీవెంకట దుర్గా గ్రాండ్ ఫైర్ వర్క్స్ పేరుతో బాణసంచా సామగ్రి, ముడి సామగ్రిని ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ ఉంచారు. మంగళవారం ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం జరగడంతో పెద్ద ఎత్తున పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి ప్రక్కన ఉన్న పెట్రోల్ బంక్ గోడ పగిలింది. జనరేటర్లు, రేకుల షెడ్, ఆఫీస్ రూమ్ ఫర్నిచర్ ధ్వంసం అయ్యింది. అదేవిధంగా గాయత్రీ రైస్ మిల్ యొక్కప్రహరీ గోడ కూలిపోయింది. రైస్ మిల్లుకు గల నాలుగు గొడౌన్లు రేకుల షెడ్, ఫర్నిచర్ ధ్వంసం అయ్యాయి. పెట్రోల్ బంక్ నకు ఎదుగురుగా ఉన్న రామిరెడ్డి గోడౌన్లు పైకప్పులు పగిలాయి. పెట్రోలు బంక్కు వెనకాల ఉన్న పొలంలో పనిచేస్తున్న వినకోటి ఆంజనేయులు, ఇడిశాకు చెందిన మధాబ్ బిషారిలపై రాళ్ళు ఎగిరిపడి పడటంతో స్వల్పంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఈ సంఘటన జరిగిన సమయానికి అనపర్తి ఫైర్ సిబ్బంది సిఎం పర్యటనలో విధులు నిర్వహించేందుకు వెళ్లారు. దీంతో రామచంద్రపురం ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. విఆర్ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బుజ్జి బాబు తెలిపారు. సంఘటన స్థలాన్ని డిఎస్పి కిషోర్ కుమార్, సిఐ, శ్రీనివాస్, తహశీల్దార్ పోసిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి , మార్టిన్ లూథర్ కింగ్ పరిశీలించారు.



ప్రమాదం జరిగిన ప్రాంతం

ఫైలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - గండేపల్లి

ఫైలేరియాపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలు ఉంటే ముందుగానే వైద్యులను సంప్రదించాలని వైద్యాధికారిని సౌమ్య అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఫైలేరియా దినోత్సవం సందర్భంగా 50 మంది బాధితులకు పలు సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమ కాటు వల్ల ఫైలేరియా వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ముందుగా కాళ్లు, చేతులు వాపులు వస్తాయన్నారు. ఇలాంటి లక్షణాలు గుర్తిస్తే వెంటనే సంబంధిత వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనల మేరకు మందులు వాడితే ఫైలేరియా వ్యాప్తి చెందకుండా చూసుకోవచ్చన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు కుట్టుకుండా చూసుకోవాలన్నారు. దోమ తెరలు వాడటం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో చల్లారావు, ప్రసాదు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తూర్పుపాకలులో వీధిలైట్లకు మరమ్మతులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తూర్పు పాకల గ్రామ పరిధిలోని అన్ని వీధుల్లో వీధిలైట్ల రిపేరు పనులు మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ పడాల అన్నపూర్ణ ఆదేశాల మేరకు వైసిపి గ్రామ ఇన్ఛార్జి వీరరాఘవులు ఆధ్వర్యంలో అన్ని వీధుల్లో వీధిలైట్లు తనిఖీలు నిర్వహించారు. వెలగని వీధిలైట్లు గుర్తించి మరమ్మతులు చేపడుతున్నారు. గ్రామంలో అన్ని వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ అన్నపూర్ణ తెలిపారు.



హాజరైన పార్టీల నాయకులు

ఓటర్ సర్వేకు రాజకీయ పార్టీలుసహకరించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటర్ల రీ సర్వే వేగవంతంగా పూర్తి అయ్యేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఒ జె.సీతారామారావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్డిఒ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధులతో ఓటర్ రీ సర్వేపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రీ సర్వేలో ఫారం- 6కు సంబంధించి 158, ఫారం-7కు సంబంధించి 59, ఫారం-8కి సంబంధించి 178 దరఖాస్తులు అందాయన్నారు. ఓటర్ లిస్టుల రీ సర్వే, వాటర్ జాబితాలపై ప్రజలందరూ అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జితేంద్ర, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, టిపిఒ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ కాంతారావు, వైసిపి తరపున జడ్పిటిసి సభ్యులు గవరసాన సూరిబాబు, చింతా శ్రీనివాసరావు, టిడిపి తరపున ఎలిశెట్టి నాని తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురం శ్మశానాన్ని బాగు చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పంచాయతీ పరిధిలోని సీతారామపురం ఎత్తిపోతల పథకం వద్ద గల శ్మశాన వాటికను బాగు చేయాలని సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ శ్మశానం కంపలు, తుప్పలతో అపరిశుభ్రంగా ఉందన్నారు. ఈ శ్మశాన వాటికకు ఎదురుగా ఉన్న రొయ్యల కంపెనీ వ్యర్థాలను డంప్ చేస్తున్నారన్నారు. కొంతమంది వేస్ట్ మెటీరియల్ తెచ్చి అక్కడ పడేస్తున్నారన్నారు. దీని వల్ల అంత్యక్రియలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి శ్మశాన స్థలాన్ని శుభ్రం చేయించాలన్నారు. రొయ్యల కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నారు.



విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - పెదపూడి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైసిపి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని వైసిపి రాష్ట్ర నేత అద్దంకి ముక్తేశ్వరరావు అన్నారు. మండలంలో మంగళవారం సంపర జడ్పి పాఠశాలలో విద్యాశాఖ ఇంటరాక్టివ్ ప్యాలస్ యూనిట్లను ముక్తేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముక్తేశ్వరరావు మాట్లాడుతూ ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణరెడ్డి సారథ్యంలో పాఠశాల ఆధునికీకరణ అభివద్ధి కార్యక్రమంలో భాగంగా ఆధునిక విద్య రంగానికి ఇంటరాక్టివ్ ప్యాలస్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఎం.రామఅయ్యన్న, ఎలుగుబంటి శ్రీరామచంద్రమూర్తి, సలాది విమల శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంమ్మంగి శ్రీరాములు పాల్గొన్నారు.



రంగవల్లి నగర్లో సొంత నిధులతో గ్రావెల్ రోడ్లు ఏర్పాటు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రంగవల్లి నగర్ కాలనీలో ఎపి రైతు కూలీ సంఘం సొంత నిధులతో మంగళవారం గ్రావెల్ రోడ్లు నిర్మించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడారు. 25ఏళ్లగా దళిత, బలహీనవర్గాల ప్రజలు తుప్పలతో, డొంకలతో ఉన్న భూమిని శుభ్రం చేసి మట్టితో మెరక చేసుకుని నివాసయోగ్యంగా మార్చి ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్నారన్నారు. వీధులు పల్లంగా ఉండడంతో వర్షాకాలం బురదమయమై రాకపోకలుకు ఇబ్బందిగా ఉండేదన్నారు. రంగవల్లి నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. రోడ్లు నిర్మించాలని అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పట్టించుకున్న నాధుడే కరువయ్యారన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం పూనుకొని సుమారు రూ.5 లక్షలతో ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండే విధంగా వీధులన్నీ గ్రావెల్ రోడ్లు నిర్మించిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు జోక్యం చేసుకొని సిసి రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశెట్టి సురేష్, లక్ష్మి, శ్రీను, ఎర్రం నాగబాబు, కొమిరెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న దొరబాబు

వైసిపి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా సంక్షేమం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మంగళవారం 1వ సచివాలయం పరిధిలోని 1,2 వార్డుల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, చేతి వృత్తిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, టిపిఒ ఉమామహేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, జడ్పిటిసి సభ్యులు గవరసాన సూరిబాబు, వైస్ ఎంపిపి మిర్యాల రాజా, ఆవాల లక్ష్మీనారాయణ, గోపు మురళి, మున్సిపల్ కౌన్సిలర్లు ఆరేళ్ల వీరరాఘవ, ఆకుల కృష్ణబాపూజీ, విడదాసరి రాజా, సచివాలయ అడ్మిన్ నాగబోయిన రాజబాబు, లక్కాకుల కృష్ణ, శైల గణేష్, రాయి వెంకటేశ్వరరావు, ఎన్.గోవిందు, చింతా శ్రీనివాసరావు, బి.రాజు, టి. అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

వరిలో ఉల్లికోడు యాజమాన్య పద్ధతులు

ప్రజాశక్తి - పెద్దాపురం

వరిలో ఉల్లికోడు కనిపిస్తే రైతులు అప్రమత్తమై వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ సిహెచ్వి.నరసింహారావు, డాక్టర్ ఎఎస్ఆర్.శర్మ, డాక్టర్ ఎస్.బాలాజీనాయక్ రైతులకు సూచించారు. వరి అంకురం ఉల్లికాడ వలె పొడవాటి గొట్టంలా మారి బయటికి వస్తుందన్నారు. ఇది కంకి వేయదన్నారు. నారుమడి దశ నుంచి పిలక దశ వరకు నష్టం కలిగిస్తుందన్నారు. నారుమడిలో చదరపు మీటర్ విస్తీర్ణంలో ఉల్లి కోడి సోకిన, పిలక దశలో 5 శాతం ఉల్లి గొట్టాలు వచ్చినా వెంటనే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విత్తనం మొలకెత్తిన 10 నుంచి 15 రోజుల వరకు లేదా నారుమడిలో నారు తీతకు వారం రోజులు ముందు ఒక సెంటు నారుమడిలో 160 గ్రాములు కార్బోఫ్యూరాన్-3జి గుళికలు వేయాలన్నారు. నాటిన 10 రోజుల నుంచి 15 రోజులకు ఈ గుళికలు వాడాలన్నారు. క్లోరోపైరిఫాస్ 2.5 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.